

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 4 మార్చి 2025 9 పేజీలు




# శిథిలమై పోతున్న...
# కాకతీయుల నాటి అద్భుత కట్టడాలు..!

- ఆధ్యాత్మిక నిలయాలకు ఆదరణ కరువు..!
- శిథిలావస్థలో హరిహర దేవాలయం
- చెక్కుచెదరని అపూర్వ శిల్పకళ సంపద
- ఎక్కడా లేని విధంగా అరుదైన లింగ రూపం చరిత్రకు సజీవ సాక్ష్యం
- శిథిలావస్థలో ఉన్న ఆలయాలను పట్టించుకోని వైనం..!

సూర్య గంభీరావుపేట

చరిత్రకు ఆనవాళ్లు పురాతన ఆలయాలు. వందల ఏళ్ల కింద నిర్మితమైన కట్టడాలు కాకతీయుల కాలం నాటి గొప్ప ప్రాశస్త్య మున్న దేవాలయాలు నేడు కళ విహీనంగా మారిపోతోన్నా కట్టడాలపై పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో శిథిలమైపోతున్నాయి.





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో క్రీస్తు శకం 1000-1050 ప్రాంతంలో మాండవ్యనది(ఎగువ మానేరు వాగు) తీరంలో అపూర్వ శిల్పకలతో నిర్మాణం చేయబడిన శ్రీ హరిహర దేవాలయం నేడు ఆదరణకు నోచుకోక శిథిలమై పోతున్నది. వివిధ రకాల విధ్వంసాల కారణంగా బ్రహ్మాండంగా నిర్మించబడిన రాతి కట్టడాలు కూల్చివేయబడ్డాయి. గుప్త నిధుల పేరిట అనేక రకాల త్రవ్వకాలు చేసి నిర్మాణాలను కూల్చివేశారు. భక్తుల సందడితో అలరాడాల్సిన ఆధ్యాత్మిక చారిత్రాత్మక సంపద రాను రాను కాలగర్భంలో కలిసి పోకుండా పాలకులు సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని (మిగతా 2లో)

## జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి 2లో




# సైబర్ నేరస్తుల ముఠా అరెస్ట్

- 30 లక్షల రూపాయలకు పైగా మోసానికి పాల్పడ్డ ముఠా
- ఆన్లైన్ సెంటర్లే లక్ష్యంగా సైబర్ నేరాలు
- నలుగురు నిందితుల అరెస్ట్, ఒకరు పరారీ
- నిందితులపై దేశవ్యాప్తంగా 54 కేసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల.



డబ్బులను ట్రాన్స్ఫర్ చేసే ఆన్లైన్ సెంటర్లే లక్ష్యంగా నేరాలకు పాల్పడుతు న్న సైబర్ నేరగాళ్ల ముఠాను రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వెల్లడిం చారు. ఎస్పీ కథనం ప్రకారం మహారాష్ట్రలోని భీమండికి చెందిన దాసరి మురళి(45), విలేశ్ పటేల్(30), చిరాగ్ రమేష్ పేథడ్(25), జితేంద్ర సోమ భాయ్(45), నిలేష్ జై సింగ్(34)లు ఒక ముఠాగా ఏర్పడి సైబర్ నేరాలకు పాల్పడుతు న్నారన్నారు. నిందితులలో ఒకరైన దాసరి మురళి ముందుగా ఆన్లైన్ సెంటర్లకు ఫోన్ చేసి తనను తాను ఒక హోదా గల వ్యక్తిగా పరిచయం చేసుకొని, తాను పంపించే డబ్బులను తీసుకొని చెప్పిన అకౌంట్ నెంబర్లకు ఆన్లైన్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని కోరుతాడని ఎస్పీ తెలిపారు. ఇదే కోవలో వేములవాడ మండల పరిధిలోని (మిగతా 2లో)

## దివ్యాంగులకు యూడీఐడీ జారీకి
# అన్ని ఏర్పాట్లు చేయాలి



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య రాజన్న సిరిసిల్ల.

ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. యూనిక్ డిసేబులిటీఐడి (యూడీఐడీ)జారీపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన (మిగతా 2లో)

# శిథిలమై పోతోన్న.. కాకతీయులనాటి అద్భుత కట్టడాలు...!

**(మొదటి పేజీ తరువాయి)**

జీర్ణోద్ధరణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- పర్వదినముల రోజు...**

మాఘమా అమావాస్య ఉగాది దసరా శ్రావణమాసం కార్తీక మాసం వంటి పర్వదిన ములలో అనేకమంది భక్తులు ఈ ఆలయాలను దర్శించుకుని తరిస్తారు. నిత్యం భక్తులతో కలకలలాడే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- ఆలయ భూమి అన్యక్రాంతం..**

వందల ఏళ్ల కాకతీయుల నాటి అద్భుత కట్టడం గల శివాలయం నేడు శిథిలావస్థకు చేరుకోవడంతో దేవాలయం దేవాలయ పరిసరాలు అన్యక్రాంతం అవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**- పునర్నిర్మాణం చేపట్టాలి.**



మాండవ్య నది తీరాన అతి పురాతన ప్రాచీనమైన హరి హర శివాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఆలయానికి దాదాపు 1000ఏళ్ల చరిత్ర ఉంది. మానేరు నది తీరాన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ ఆలయం శిథిలావస్థలో ఉంది. గతంలో ఆలయంలోని ముళ్ళ పొదలను నేలకొరిగిన కట్టడాలను తొలగించి ఆలయానికి రోడ్డు వేయడం జరిగింది. ఆలయాల ప్రదక్షణమునకు అనువుగా లోపల సీసీ రోడ్డు నిర్మాణం చేయడం వల్ల భక్తులకు సౌకర్యంగా మారింది. ప్రభుత్వం స్పందించి పురావస్తు శాఖ అధికారులతో ఇక్కడ పరిశోధనలు చేసి ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకి ప్రతిపాదనలు పంపించాలి. కనుమరుగైపోతున్న చరిత్రకు ఆనవాళ్లు అయిన నాటి సంపదపై అధికారులు దృష్టి పెట్టాలి.

**-నంది అవార్డు గ్రహీత,సామజిక సేవకుడు మల్లు గారి నర్సయ్య గౌడ్, గంభీరావుపేట**

**గొప్ప ప్రాశస్థమున్నా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి..**



కాకతీయుల కాలంలో నిర్మించిన అతి పురాతన గొప్ప ప్రాశస్తం ఉన్న హరిహర దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కొంతకాలం క్రితం కొద్దిగా మరమ్మతులు చేయడం వలన భక్తుల రాకపోకలకు అణువుగా ఉంది. కానీ శిథిలావస్థకు చేరిన ఈ దేవాలయాలను ప్రభుత్వం పట్టించుకోని మరమ్మతులు చేస్తే బాగుంటుంది.

**- తిరుక్కోవల్లూరు అచ్యుత స్వామి, ఆలయ అర్చకుడు, గంభీరావుపేట**

# సైబర్ నేరస్తుల ముఠా అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)**

అగ్రహారంలో ఆన్లైన్ సెంటర్ నిర్వహిస్తున్న వినుకొండ మహేష్ కు ఫోన్ చేసి తన మనుషులు వచ్చి నగదు ఇస్తారని తాను చెప్పిన ఎకౌంటు నంబర్లకు డబ్బులు ట్రాన్ఫర్ చేయాలని కోరాడన్నారు. మరోవైపు సిరిసిల్లలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న వ్యక్తికి ఫోన్ చేసి తనను తాను కాలేజీ యజమానిగా పరిచయం చేసుకొని 110 బిర్యానీలు కావాలని ఆర్డర్ చెప్పాడని ఎస్పీ వివరించారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని అడ్వాన్స్ పంపించాలని కోరగా, అగ్రహారంలోని ఆన్లైన్ సెంటర్ కు వెళ్తే డబ్బులు ఇస్తాడని దాసరి మురళి చెప్పినట్లు ఎస్పీ వివరించారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని అగ్రహారంలో ఆన్లైన్ సెంటర్ నిర్వహిస్తున్న వినుకొండ మహేష్ వద్దకు వెళ్లి నిందితుడైన దాసరి మురళి కి ఫోన్ చేయగా, అతడు మహేష్ తో మాట్లాడించమని కోరాడు అన్నారు. అనంతరం నిందితుడు దాసరి మురళి మహేష్ కు పలు ఎకౌంటు నెంబర్లు చెప్పి మావాడు డబ్బులు ఇస్తాడని,ముందుగా తాను చెప్పిన ఎకౌంట్ నెంబర్లకు నగదు ట్రాన్ఫర్ చేయాలని కోరినట్లు ఎస్పీ వివరించారు. నిందితుడి మాటలు



నమ్మిన ఆన్లైన్ సెంటర్ యజమాని ఒకసారి 25 వేలు, మరోసారి 40 వేలు,మొత్తం 65 వేల రూపాయలు నిందితుడు చెప్పిన ఎకౌంట్లకు ట్రాన్ఫర్ చేశాడని ఎస్పీ తెలిపారు. అనంతరం ఆన్లైన్ సెంటర్ యజమాని 65 వేల రూపాయలను ఇవ్వాలని అక్కడికి వెళ్లిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానిని అడగగా, తానే బిరియానీల ఆర్డర్ కు గాను అడ్వాన్స్ కోసం వచ్చామని చెప్పాడని ఎస్పీ వెల్లడించారు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన ఆన్లైన్ సెంటర్ యజమాని వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడని ఎస్పీ వివరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విచారణ చేపట్టి భివండి లో ఉన్న నలుగురు నిందితులను అరెస్టు చేశామని, ప్రధాన నిందితుడైన దాసరి మురళి పరారీలో ఉన్నాడని ఎస్పీ తెలిపారు. నిందితులపై దేశవ్యాప్తంగా ఆన్లైన్ మోసాలపై ఫిర్యాదు చేసే ఎన్ సి ఆర్ పి వెబ్సైటులో 54 ఫిర్యాదులు నమోదయాయని,30 లక్షలకు పైగా మోసానికి పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు. ఈ ఐదుగురు నిందుతులను వెనుక ఉండి ప్రధాన పాత్ర పోషించిన గుజరాత్ రాష్టానికి చెందిన కీలక నిందుతున్నీ పట్టుకోవడానికి స్పెషల్ టీమ్ ఏర్పాటు చేశామని త్వరలోనే పట్టుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,సైబర్ సెల్ టీం జునైద్, గంగి రెడ్డి,మహేష్, వేములవాడ పట్టణ ఎస్.ఐ ప్రేమనందం, సంపత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. మీడియా సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ ప్రేమనందం, సైబర్ ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు గంగిరెడ్డి, మహేష్, సంపత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్ధరహితం.

**- కేంద్రం ఇచ్చిన నిధులతోనే తెలంగాణా అభివృద్ధి - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య పెగడపల్లి**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కేంద్రం నుంచి పైసా తేవడం లేదని బిఆరెస్ పార్టీకి బినామీ అని మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం ప్రకటనలో పేర్కొన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దని, కాంగ్రెస్ పార్టీ బిఆరెస్ పార్టీ రెండు ఒక్కతాను ముక్కలేనని, గతంలో రెండు పార్టీలు పొత్తుపెట్టుకొని పోటీ చేసి రాష్ట్రంలో కేంద్రంలో అధికారాన్ని పంచుకున్న విషయం తెలంగాణా ప్రజలు మరచిపోలేదన్న విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని, తెలంగాణాలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కేంద్రం ఇస్తున్న నిధులేనని, రాష్ట్రం అప్పుల్లో ఉందని వడ్డీలు కట్టడానికే బడ్జెట్ సరిపోవడం లేదని రోజు కాంగ్రెస్ నాయకులు చెప్పుతున్న వట్టి మాటలే నని, ముఖ్యమంత్రి ముప్పదిఆరు సార్లు ఢిల్లీ వెళ్ళారని బిఆరెస్ నాయకులు విమర్శిస్తే కేంద్రంతో సఖ్యతతో ఉండడం వల్లే పది నెలల్లో యాభై వేల కోట్లు నిధులు సాధించామని స్వయంగా కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులే బహిరం గంగా ప్రకటిస్తే కాంగ్రెస్ పెద్దలు బిజెపి విమర్శిం చడం సిగ్గుచేటన్నారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో తొంబై శాతం నిధులు కేంద్రానివేనని ప్రతి అభివృద్ధికి చెందిన శిలాఫలకంపై ఏ



ప్రభుత్వం వాటా ఎంతనో సూచించే విదంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమా వేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, నాయకులు గంగుల కొంరెల్లి, సంకిటి రవీందర్ రెడ్డి, షేర్ అంజన్న, తడగొండ అంజన్న, పెద్ది బీరయ్య,తడగొండ శ్రీనివాస్, తోడేటి గట్టయ్య, లక్ష్మీనారాయణ, గనంతుల పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్ ,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధిక ారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రాలలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్, లైటింగ్ వంటి ఏర్పాటు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూడీఐడీ జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్, వారి పూర్తి వివరాలు జనరేట్ పోర్టల్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు.దృష్టి, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి, అంగవైకల్యం, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి (యూడీఐడీ) కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నూతనంగా కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడీఐడీ జనరేట్ చేస్తారని వివరించారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులు, పంచాయతీ కార్యదర్శుకు, విఓఏలు , సీసీలు, ఎంపీడీవోలు,ఏడిఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ ప్రక్రియ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు జనరెట్ చేయాలని తెలిపారు.

సమావేశంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి, డి.డబ్ల్యూ.ఓ.లక్ష్మీరాజం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి వాల్పోస్టర్ విడుదల

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి వాల్పోస్టర్ విడుదల చేశారు. వేములవాడలో జరుగు డిహెచ్పిఎస్ రాష్ట్ర సమావేశాలు విజయవంతం చేయాలని మూడు రోజులపాటు మార్చిలో జరుగు రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేసినట్టు వారు తెలిపారు. అనంతరం డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులు నేటికీ ఆర్థిక స్వాతంత్రం సాధించలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు చేయాలని ఎస్సీ సబ్ ప్లాన్ ను పటిష్టం చేయాలని దళిత బంధు కొనసాగించాలని, రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంబేద్కర్ కింద దళితులకు 12 లక్షలు ఇస్తానని ఎన్నికల మీద భాగంగా చెప్పారని దాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మొనుగూరి హనుమంత్, జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు, ఎండి ముక్కురం, శనిగర ప్రవీణ్, సిరికొండ చిన్న నరసయ్య, నాగరాజు, మాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక ప్రాజెక్టు నుండి ఎల్ ఎం సిక్స్ కేనాల్

# త్రవ్వకం పనులను వెంటనే పునరుద్ధరించాలి.

### - 4 గ్రామాల రైతుల రిలే నిరాహార దీక్షలు

**సూర్య. ఇల్లంతకుంట.**

కాళేశ్వరం 11 వ ప్యాకేజీ లో సిద్ధిపేట జిల్లా చిన్న కోడూరు మండలంలో నిర్మించిన రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుండి( లెఫ్ట్ మెయిన్ )ఎల్ ఎం సిక్స్ కేనాల్ త్రవ్వకం నిలిచిన పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని పెద్ద లింగాపూర్ - దాచారం గ్రామాల శివారులో టెంట్ వేసి రైతులు రిలే నిరాహార దీక్షలకు సోమవారం పూనుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రంగ నాయక సాగర్ నుండి ఎల్ ఎం సిక్స్ కేనాల్ కాలువ పనులు మండలం



లోని దాచారం శివారు నుండి తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామ శివారు వరకు వున్న ఒక కిలోమీటర్ దూరం మేర నిలిచిపోయిన కాలువ త్రవ్వకం పనులు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నిలిచిన కేనాల్ పనులు చేపట్టాలని పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన స్పందన రాకపోవడాన్ని నిరసిస్తూ రిలే నిరాహార దీక్షకు పూనుకున్నట్లు తెలిపారు. రోజు రోజు కి ముదురుతున్న ఎండలతో వేసిన భూగర్భ జలాలు అడగంటే ప్రమాదం పరిస్థితి లేకపోలేదన్నారు. కాలువ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసి నీటిని వదిలితే దాచారం, పెద్ద లింగాపూర్, రామోజీపేట గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుతాయాని తెలిపారు. రైతులపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే వెంటనే పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో 'వాణినికేతన్'విద్యార్థుల ప్రతిభ

**సూర్య.ఇల్లంతకుంట.**



రాష్ట్రస్థాయి ఆహ్వానిత ఓపెన్ కరాటే పోటీలలో వాణినికేతన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో పోటీలు జరిగాయి. పోటీలలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలకు చెందిన చెలిమిల్ల రక్షిత, ఏనుగుల సుశాంత్, చొప్పరి విగ్నేష్, సుధాగోని పెద్దోళ్ల గణేష్ లు గోల్డ్ మెడల్స్ సాధించారు. సావన పెల్లి ప్రహల్య సిల్వర్ మెడల్, చొప్పరి హర్షిత, నల్గొండ అక్షరలు కాంస్య పతకాలు సాధించారు. పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా వుంటారు

**- మండల వైద్యాధికారులు. జీవన జ్యోతి, రమేష్ లు.**

**- గాలిపల్లి బిసి హాస్టల్ లో ఉచిత వైద్య శిభిరం**

**సూర్య. ఇల్లంతకుంట.**



విద్యార్థులు అన్నీ విధాలా పరిశుభ్రత పాటించి, ఎప్పటికప్పుడూ చేతులు పరిశుభ్రంగా వుంచుకుంటేనే ఆరోగ్యంగా వుండి వుంటారని మండల వైద్యాధికారులు జీవన జ్యోతి, కట్ట రమేష్ లు సూచించారు. సోమవారం మండలం లోని గాలిపల్లిలోని బి సి బాలుర హాస్టల్ లో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలిపల్లీ పల్లేదవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో మొత్తం 41 మంది విద్యార్థులకు వైద్య పరీక్ష నిర్వహించారు. హెచ్ బి టెస్ట్,3 మోడరేట్ ఎనీమియా 5 మైల్డ్ ఎనీమియా విద్యార్థులకి ఉచితంగా ఐరన్ మాత్రలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరిశుభ్రత పాటిస్తూ, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని,సమయానికి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకదానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్,ఏ ఎన్ ఎం కవిత,ఆశా వర్కర్స్ సరిత, లక్ష్మి,భారతి,విద్యార్థి, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## కేటీఆర్ సూచన తో కదిలిన రంగనాయక సాగర్ అధికారులు

**సూర్య తంగళ్ళపల్లి**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో రంగనాయక సాగర్ అధికారులు కదిలారు. నిన్నటి రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో పర్యటించిన మాజీ మంత్రి కేటీఆర్ ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పియ్యాలని తంగళ్ళపల్లి మండలం లోని జిల్లెల్ల,నెరెల్ల,చిన్న లింగా పూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే .కేటీఆర్ ఎస్ ఈ తో ఫోన్ లో మాట్లాడి,నీళ్లు అందివ్వాలని సూచించారు.దీంతో సోమవారం జక్కాపూర్ లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ ఈ రవీందర్ ,అధికారులు తంగళ్ళపల్లి మండలంలో రైతులు తో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి, నీటి సరఫరా అంది స్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని తంగళ్ళపల్లి మండల రైతులు తో పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెల్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలోభూములు కోల్పోయిన రైతులకు పెండింగ్ లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు తంగళ్ళపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్లా మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, తోపాటు చిన్న లింగాపూర్ ,జిల్లెల్ల, దాచారం, రామచంద్రపురం,నేరెళ్ల రైతులు ఉన్నారు.

## మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం...

**సూర్య గంభీరావుపేట**



ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపరి మహేష్- జ్యోతి దంపతుల కుమార్తె అంజన శ్రావ్య పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని చిన్నారి చదువుతున్న ఆక్స్ఫర్డ్ పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పకృతిని మనం కాపాడితేనే పకృతి మనల్ని కాపాడుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలు పెంచడం చాలా ముఖ్యమని మొక్కలు పెంచడం వలన పర్యావరణం శుద్ధి అవుతుందని నీటి నాణ్యత పెరుగుతుందని పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని అన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలు అంటూ అనవసర ఖర్చులు పెట్టకుండా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలనికోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి రాజుపేట మాజీ సర్పంచ్ అల్లేసత్యం సింగల్ విండో డైరెక్టర్ మల్యాల రాజా వీర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం నర్మాల యాదవ సంఘం అధ్యక్షులు బొంగు మల్లేశం యాదవ్ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి రవి దేవరాజు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ పుననిర్మాణానికి పూజలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయ పుననిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పురాతన ఆలయాన్ని తొలగించి నూతన ఆలయాన్ని నిర్మించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ మండల కేంద్రంలో దాతల సహకా రంతో మల్లికార్జున స్వామి ఆలయ పుననిర్మాణానికి చేయడానికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు మాడిశెట్టి ఆనందం, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, బొల్లి కుమార్, బొల్లి దేవేందర్, ఉప్పులూటి గణేష్, అంగల మల్లేశం తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న భీవండి కార్పొరేటర్

**సూర్య రుద్రంగి**



మహారాష్ట్రలోని భీవండి మున్సిపల్ కు చెందిన కార్పొరేటర్ రవి పాటిల్ సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు స్వామి వారి ప్రసాదాలు ఆశీర్వచనాలను అందించారు. ఆయన వెంట పవన్, రామా పూజారి, ప్రసాద్ బాయ్, తిరుమల, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో మొన్నటి రోజు అనారోగ్యంతో మరణించిన మండ ల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ తల్లి భాగ్యలక్ష్మి. వారి కుటుంబాన్ని ఈ పరామర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఉంటుందన్నారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్,పొన్నాల పర్శరములు,జూపల్లి రాజేశ్వర్ రావు,బైర్నేని రాము,బైరి రమేష్, కొత్త రవి, మిరాల శ్రీనివాస్ యాదవ్,బొద్దుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి పోచమ్మ తల్లి ఆలయ మాజీ చైర్మన్ కు మాజీ ఎమ్మెల్యే పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట.**



మండలంలోని అనంతగిరి పోచమ్మ తల్లీ ఆలయ మాజీ చైర్మన్ వల్లం పట్ల రాజారాం తల్లి గత మూడు రోజుల క్రితం మరణించగా సోమ వారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పరామర్శిం చారు. జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,బి ఆర్ ఏస్ ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహ రెడ్డి,పాకాల మహిపాల్ రెడ్డి,తడుకపెల్లి భూమయ్య, నాయకులు పర్షరాంగౌడ్,బాలకిషన్, దేవేందర్ యాదవ్, బాలాగౌడ్, సురేందర్ రెడ్డి,శేఖర్ బాబు,పోచమల్లు,పారునంది మోహన్,బలరాం పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏ ఎస్పీ,సిరిసిల్ల ఇన్చార్జి ఎస్పిడిఓ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను వేములవాడ ఏఎస్పీ,సిరిసిల్ల ఇన్చార్జి ఎస్పీడీవో శేషాద్రిని నాయుడు ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ తనిఖీ చేసి పిఎస్ పరిధిలో నమోదైన కేసుల రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు,గంజాయి స్మగ్లింగ్,రేషన్ బియ్యం,ఇసుక అక్రమ రవాణా,ఇతర కేసుల గురించి వివరాలు తెలుసుకొని వాటి నిర్మూలన సంబంధించిన సూచనలను ఎస్ఐ బి రామ్మోహన్,సిబ్బందికి సూచించారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

# సి ప్రభాకర్ గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో నీ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ సోమవారం రోజున సంద ర్శించారు ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉచి తంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లో డీఎస్సీ పరీక్షలకు చదువుకుంటూ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కువ శాతం మహిళలు ఈ పోటీ పరీక్షలలో ఉన్నారని వారికి తన వంతు సహాయంగా పుస్తకాలు అందిస్తామని వివరిం చారు. గ్రూపుఇతర ఎంట్రన్స్ పరీక్షలలో



పోటీపడి 18 మంది ఈ గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించారని అలాగే మీరు కూడా ధైర్యంగా మంచి ఆలోచనతో చదువుకొని ముం దుకు రావాలని సూచించారు. తదుపరి గ్రంథాల లో ఉన్నటువంటి అన్ని రకాల పుస్తకాలు దినపత్రికలు వారపత్రికలు విజ్ఞాన సోపాలు అనేక రకాలైనటువంటి పుస్తకాలను సందర్శి ంచారు. ఉచితంగా విద్యార్థులకు సేవలందిస్తున్న సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీని అభిన ందించారు .తదుపరి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ని సాల్వతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం ,అధ్యక్షులు రాస భూమయ్య ,ఉపాధ్య క్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి గోదిక రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం రాధా, స్థానిక సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శివ కళ్యాణం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు లో కొలువైన రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ మాజీ చైర్మన్ వనత దుపుల అంజయ్య, తెలియజేశారు హృదయపూర్వ మే పంచా మృతలతో అభిషేకార్చనలు స్వామివారికి నిర్వహించి నవగ్రహ హవనం మధ్యాహ్నం కళ్యాణాన్ని కనుల పండువగా వేద పండితులు హనుమాండ్ల శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు కళ్యాణ్ ని తిలకిం చడానికి గ్రామ ప్రజలు పలు గ్రామాల ప్రజలు కళ్యాణాన్ని తిలకించి ముక్కుల సమర్పించుకున్నారు అనంతరం నిర్వహించిన అన్నదానాన్ని సేవించి కార్యక్రమానికి ఒక పరిసర గ్రామాల ప్రజలు శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం మహా అన్నదాన కార్యక్రమం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు ఈ కార్యక్రమ ంలో, ఆలయ కమిటీ చైర్మన్ దొంతుల దేవేందర్, క్యాతం రమేష్, గోనె ప్రసాద్, సిహెచ్ జగన్ రావు, రామకృష్ణ, శివ గంగారం, డాక్టర్ రాజేశం, ఇమ్మడి రాజారాం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి విరాళములు అందజేసిన భక్తులు, ఆలయ అభివృద్ధి కి సహృదయంతో విరాళం అందజేసిన రాజలింగం గౌడ్ కోరుట్ల దలంలోని కల్లూరు గ్రామం లో ఉన్నటువంటి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులకు ఐలా పూర్ చెందిన బొల్లెపల్లి రాజలింగం గౌడ్, అనే వ్యక్తి తన ఉదార స్వభావ ంతో ఆలయం అభివృద్ధి కొరకు 75 వేల రూపాయలను విరాళంగా అందజేశారు అలాగే మంచిర్యాలకు చెందిన శంకర్, పదివేల రూపాయ లను విరలంగా అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ తెలియ జేశారు.

## ఆలయ అభివృద్ధికి దాతల విరాళం

**సూర్య సారంగాపూర్**

జగిత్యాల జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన చింతల రమేష్ - జయ దంపతులు,కుమారుడు చింతల ప్రవీణ్,కూతురు చింతల రిషిత లు 10,116/- ఆర్థిక సహాయం అందించారు. అలాగే కొనాపూర్ గ్రామానికి అర్ధవేని రాజేష్ - ప్రియ దంపతులు కూతురు రిశ్విక లు ఆలయ అభివృద్ధికి 50,116/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వద్లూరి అనూష, ఫౌండర్ ట్రస్ట్ పోర0ద్ల శంకరయ్య,ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, మధు, నాయకులు ఆకుల రాజిరెడ్డి, కాలగిరి బాపురెడ్డీ, వాసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలలో పనులు పూర్తి చేయాలి

**- మంత్రికి జగిత్యాల ఎమ్మెల్యే వినతి**

**సూర్య జగిత్యాల**



హైదరాబాద్ లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కాలేజీల పనుల పురోగతిపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా ఈ సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగిత్యాల ఆస్పత్రిలో 650 పడగలకు గాను 330 పడకల ఆసుపత్రి గా ఉందని, మిగిలిన 320 పడగల ఆసుపత్రి పనుల కోసం ప్రభుత్వం గత నవంబర్లో జీవో జారీ చేయడం జరిగిందన్నారు. అట్టి పనుల నిమిత్తం టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. జగిత్యాల జిల్లా కేంద్రం లో నిర్మాణ పనులు పూర్తయిన మెడికల్ కాలేజి పనులకు బిల్లుల చెల్లింపుల విషయంలో కొంత ఆలస్యం జరుగుతుందని అట్టి బిల్లులను చెల్లించడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం,హాస్టల్, తరగతి గదుల పనులు త్వరితగతిన పూర్తి కావడానికి అవకాశం ఉందని విద్యార్థులను చాలా ఉపయోగం గా ఉంటుంది అని మంత్రి దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే కోరగా స్పందించిన మంత్రి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టినా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీమ్ మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముస్లిం మత పెద్దలను పీస్ కమిటీ మెంబర్ల తో సోమవారం పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్ ప్రాంగణంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ముస్లిం మత పెద్దలకు ప్రజానీకానికి దిశ నిర్దేశం చేయడం జరిగింది.ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్, ట్రాఫిక్ ఎస్ ఐ మల్లేశం, పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో గల సోమవారం శ్రీ శ్రీ భావన ఋషి పద్మశాలి సేవా సంఘం వారి మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి సంఘ సభ్యులు భూమి పూజ చేశారు.ముగ్గు వేయడం జరిగింది.ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సాంబారి లక్ష్మి - గంగాధర్, సాంబారి లక్ష్మి - మల్లేష్ దంపతులు తమ వంతుగా 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎలిగేటి రాజేందర్, ఉపాధ్యక్షుడు ఎలిగేటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మనేరు ముత్యాలు,శంకర్ లు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య- కోరుట్ల**



దేశ వ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ - ఉమెన్స్ ప్రాస్పారిటి (ఆర్థిక అక్షరాస్యత మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ తో పాటు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని అన్నారు. బ్యాంకు ఖాతా పొదుపు ఆవశ్యకత, సైబర్ నేరాలు, పీఎం ఎస్ బి వై,పీఎం జేజే బి వై,ఏపివై ల గురించి అవగాహన కల్పించారు.శ్రీ అరుణో దయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన కార్యక్రమం చాలా గొప్పదని డబ్బును పొదుపు చేయడంలో మహిళలు ముందుంటారని,ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలని, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆర్బీఐ వారిని, సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ ని అభినందించారు.ఈ కార్యక్రమం లో సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్, పోతని నవీన్ కుమార్,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గ ఓట్ల కోసం చేస్తున్న మత రాజకీయం విడ్డూరం

**సూర్య- కోరుట్ల**



ప్రజలందరి నీ సమానంగా చూడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గ ఓట్ల కోసం చేసేమత రాజకీయం విడ్డూరమని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు.రంజాన్ సమయంలో ముస్లిం ప్రభుత్వ ఉద్యో గులకు పని వేళల్లో వెసులుబాటు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరొక విచిత్ర నిర్ణయాన్ని తీసుకుంది. ముస్లిం విద్యార్థుల కోసం పరీక్ష సమయాన్ని సైతం మార్చి వేస్తూ మధ్యాహ్న భోజన సమయంలో పరీక్ష లను నిర్వహించాలని నిర్ణయించడం అత్యంత దౌర్భాగ్యకరమైన నిర్ణయం అని,అయ్యప్ప మాలను ధరించిన విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమ తించని యాజమాన్యాలను కనీసం ప్రశ్నించే ధైర్యం లేని కాంగ్రెస్ ప్రభు త్వానికి,కొంతమందిని మెప్పించి తద్వారా గుంప గత్తుగా ఆ వర్గ ఓట్లను పొందడం కోసం పరీక్ష సమయాలను సైతం మార్చడం లౌకిక ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధం అని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండే%శీ%గణేష్ అన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డివో

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలం లోని లక్ష్మిదేవిపల్లి గ్రామంలో సోమ వారం జగిత్యాల డి ఆర్ డి ఓ అధికారి రఘువరన్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఖండిత కందకాలు పనులను పరిశీలించారు. లక్ష్మిదేవిపల్లి లో గోట్ షెడ్, పెంబట్ల, రంగపేట గ్రామాల్లో పౌల్ట్రీ షెడ్స్ పనులను పరిశీలించారు.అలాగే నాగునూర్ గ్రామంలోని డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి,ఇట్టి పనులను మార్చి 31 లోగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ చౌదారపు గంగాధర్ , ఏపీవో శ్రీలత, ఈసీ ,టిఏ. శివ. ఆయా గ్రామాల కార్యదర్శులు నరేష్,సర్వ శ్రేష్ట, ఫీల్డ్ అసిస్టెంట్ లు నల్ల రవి,కోలపాక రాజు,గంగాధర్ లు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా బిజెపిపార్టీ నుండి బహిష్కరణ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల బిజెపి పార్టీ అద్యక్షుడు రావు హనుమంత రావు బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ చేయడం పార్టీ నియమాలకు విరుద్ధమని తన సస్పెండ్ ను తక్షణమే ఎత్తివేయాలనీ బిజెపి బహిష్కృత నేత మందపల్లి శ్రీనివాస్ సోమవారం పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేశారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 4 మార్చి 2025 

# ఎస్సీ వర్గీకరణకు నేతకానీలకు ప్రత్యేక గ్రూప్ కేటాయించాలి

## - కలెక్టరేట్ వద్ద శాంతియుత దీక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నేతకాని కులస్తులకు ఎస్సీ వర్గీకరణలో ప్రత్యేక గ్రూప్ కేటాయించాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలక్టరేట్ వద్ద  సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగా శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం శాంతియుత ఆందోళన చేపట్టారు . అనంతర జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కామెర ప్రకాష్ మాట్లాడుతూ



నేతకాని కార్పోరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత నేతకానీలకు ఏజెన్సీ హక్కులు కల్పించాలని, ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధనకు శాంతియుత పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. నేతకాని సమస్యల పరిష్కారానికి తమ సామాజికవర్గానికి చెందిన వారంతా కలిసికట్టుగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు గోలే లక్ష్మణ్, కుమ్మరి మల్లేష్, మాదాసు సుధాకర్, అక్కపెల్లి లక్ష్మయ్య, దూట లింగయ్య, అక్కపెల్లి చిన్న లక్ష్మయ్య, దుర్గం కొమురయ్య, అక్కపెల్లి ఓదెలు, అక్క పెల్లి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సూర్య మంథని**



మానవుని పురోగతిలో విజ్ఞాన శాస్త్రం అతి ప్రాముఖ్యత కలిగి ఉందని ప్రతి దశలో అది అంత ర్భాగంగా ఉండి విజ్ఞాన పెంపుదలకు, సమాజా భివృద్ధికి తోడ్పడుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సును ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జై కిషన్ ఓజ  తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ సిద్ధి వీరేశం మాట్లాడుతూ నిత్య జీవితంలో మనకు కనిపించే అనేక మొక్కలు ఔషధ గుణాలు కలిగి ఉన్నవని వాటి యొక్క ఉపయోగాలు తెలుసుకొని వాడుకున్నట్లయితే మెడిసిన్స్ కు ప్రత్యా మ్నాయం అవుతాయని,అనేక రకాల మెడిసిన్స్ అన్నీ కూడా వివిధ రకాల మొక్కలలోని వివిధ భాగాల నుండే తయారు చేస్తారని, భారతీయ పురాతన ఆయుర్వేదం ఇంతకుముందే తెలిపిందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. మరొక అతిథి ప్రొఫెసర్ వీరబ్రహ్మం కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విషయ సమపార్జన కోసం పరిశోధన కీలకమని, పరిశోధన వల్ల అనేక రకమైన కొత్త విషయాలను మానవాళికి ఉపయోగపడే విధంగా విజ్ఞాన శాస్త్రం తెలియజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవం నాడు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడ మిక్ కోఆర్డినేటర్ పరషయ్య , ఐక్యుఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందము, ఫర్జానా, మానస, రజిత, కృష్ణ, శ్వేత బిందు, సహజ , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కొండల మారుతి, సభ్యుడు దిగంబర్ , బోధనేతర సిబ్బంది అశోక్, శ్రీనివాస్, సుధాకర్, రాజు, సురేష్, దుర్గరాజు మరియు గోదావరిఖని, మంథని డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్రియాల స్టీల్ బ్రిడ్జి మూసివేత

### -మరమ్మత్తు పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**






అడ్రియాల గని కి వెళ్లే రహదారి లోని బొక్కల వాగుపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జి ను వారం రోజుల పాటు మూసివేశారు. ఈ బ్రిడ్జి మరమ్మత్తు లకు రూ. 7.59 లక్షల నిధులను కేటాయించారు. దీంతో బ్రిడ్జి మూసివేసి రెండు వైపుల కాంక్రీట్ వేయనున్నారు. దీంతో వారం రోజులు బెల్ట్ పక్కన ఉన్న ఏ-4 ద్వారా ఉద్యోగులు విధులకు రావాలని యాజమాన్యం, అధికారులు కోరారు.

## సింగరేణి లో ఈ నెల 06న  ఎజిఎం పదోన్నతులకు ఇంటర్వ్యూలు

### -117 మంది అధికారులకు సింగరేణి భవన్ లో ఇంటర్వ్యూలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో డిజిఎం లు గా పనిచేస్తున్న పలువురికి ఎజిఎం గా పదోన్నతులు కల్పించాలని యాజ మాన్యం నిర్ణయించింది. ఈ మేర కు  ఈ నెల 06వ తేదీన హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఇంటర్వ్యూలు నిర్వహిం చనున్నారు. మైనింగ్ విభాగం నుండి 31 మంది, సర్వే విభాగం నుంచి ఒక్కరు, సివిల్ డిపార్ట్మెంట్ నుంచి ఆరుగురు, ఐఈడీ నుండి 8 మంది, ఎఫ్అండ్ఏ నుంచి 9 మంది, పర్సనల్ నుంచి ఆరుగురు, మెడికల్ నుండి 08 మంది, ఫారెస్ట్ నుండి ఇద్దరు, చార్టెడ్ అకౌంట్ నుంచి ఒక్కరు, ఈఅండ్ఏం నుండి 45  మంది అధికారులను ఇంటర్వ్యూ లకు పిలిచారు. ఇంటర్వ్యూ లకు ఒక పోస్ట్ కు ముగ్గురు అధికారులను పిలిచారు. సిఅండ్ఎండి నూనావత్ బలరాం, డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి),  డి.సత్యనారాయణరావు(ఈఅండ్ఏం) ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.



## ఘనంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.  ఆనందోత్సవ్ – ఎ ఫెస్టివల్ ఆఫ్ జాయ్ ను ఆర్య వైశ్య భవన్ లో అట్టహాసంగా జరుపుకున్నారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజని శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్ లు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ అక్షర గణిత అష్టావధాని పుల్లూరి ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు, పాఠశాల లక్ష్యాలు, పోషకుల ప్రోత్సాహం తదితర అంశాలను పాఠశాల వార్షిక నివేదిక రూపంలో చదివి వినిపించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రభాకర్ గారి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు సహాయ సహకారాలు అందించిన అధ్యాపకులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో రజియుద్దీన్, లింగేశ్వర్, సృజన, స్రవంతి, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## గీత కార్మికున్ని ఆదుకోవాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వలకు చెందిన గీత కార్మికుడు భూషణవేణ రాజయ్య తాటి చెట్టుపై నుండి తీవ్ర గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అతనిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు కోరుతున్నారు. గత నెల 25న తాడి చెట్టు ఎక్కుతుండగా జారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రాజయ్యను సోమవారం కుటుంబ సభ్యులు ఇంటికి తరలించారు. గీత వృత్తి చేయలేని స్థితిలో ఉండడంతో  కుటుంబం పోషణ భారంగా మారిందని, ప్రభుత్వం దాతలు ఆదుకోవాలని రాజయ్య వేడుకున్నాడు.

## హరీష్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడకు

**సూర్య పాలకుర్తి**



ఎన్నారై వేల హరీష్ రెడ్డి తన స్థాయిని మరి మాట్లాడటం సమంజసం కాదని పాలకుర్తి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గంగాధర రమేష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం జయ్యారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా హరీష్ రెడ్డి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ ను విమర్శించడం ఆకాశం మీద ఉమ్మినట్టుగా ఉందని ఆయన అన్నారు. గెలిచినప్పటి నుండి మక్కాన్సింగ్ ప్రజల కొరకు అభివృద్ధి కొరకు పాటుపడుతున్నాడని అన్నారు. ఇకనైనా వ్యవహారాన్ని మార్చుకోవాలని లేదంటే కాంగ్రెస్ శ్రేణులు తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని గంగాధర రమేష్ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## మహిళలకు క్రీడా పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో మహిళలకు సోమవారం క్రీడా పోటీలను నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రొంపికుంట పాఠశాలలో క్రీడలను అంగన్వాడి టీచర్ శారదా ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. ఇందులో కబడ్డీ, మామిడి తోరణాలు, రన్నింగ్, మ్యూజికల్ చైర్, సూది పరుగు, వంటి క్రీడలను నిర్వహించడం జరిగింది. విజేతలకు ఈ నెల 7న  రొంపికుంట గ్రామంలో వివిధ శాఖల అధికారులు అంగన్వాడి జిల్లా పిడి వేణుగోపాల్, తహసీల్దార్ వాసంతి, గోదావరిఖని టూ టౌన్ సిఐ నూకతోటి  ప్రసాద్, ఎస్సైలు కొట్టే ప్రసాద్, రవళి, ఎంపీడీవో గంగాల లలిత  చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని శారద తెలిపారు.

## అదుపు తప్పి బోల్తా కొట్టిన కారు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల పోచమ్మ టెంపుల్ ఎదురుగా సోమవారం కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. సెంటినరీ కాలనీ కి వస్తుండగా అదుపు తప్పి పొలం లో పడి కారు కింది భాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ క్రమంలో సెంటినరీ కాలనీ కి చెందిన దుస్స సాద్విక్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు.



# వేడుకలను విజయవంతం చేయండి

## -సింగరేణి ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబోయే వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి రామగుండం ఏరియా-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఏరియా జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగినులు, సేవా సమితి శిక్షకులతో జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణి మహిళా




ఉద్యోగస్తులకు, గృహిణులకు, మహిళలకు వివిధ ఆటల పోటీలు గోదావరిఖని పట్టణంలోని జిఎం కాలనీ గ్రౌండ్ గోదావరికళా ప్రాంగాణం లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా శనివారం ఉదయం 10 గంటలకు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో అత్యుత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) డి.కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, సేవా జాయింట్ సెక్రటరి బినా సింగ్, ఏఐటియుసి ప్రతినిధి పద్మ, కో-ఆర్డినేటర్లు తిరుపతి, రవికుమార్ తదితరులతో పాటు సేవా శిక్షకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య జగిత్యాల అర్బన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న జిజ్ఞాస పోటీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల విద్యార్థుల ప్రతిభ చాటారు. కళాశాల నుండి వరప్రసాద్ వాసాల పర్యవేక్షణలో హిందీ విభాగం విద్యార్థులు చేసిన "మమత కాలియా రచించిన 'సేవా' కథలో వృద్ధ విమర్శ" నీలి వాసవి పర్యవేక్షణలో రసాయన శాస్త్రం విభాగం విద్యార్థులు చేసిన "చికున్ గున్య వ్యాధి నివారణలో అల్లోపతి, హెూమియో వైద్యం అవకాశాలు, ససాల మల్లికార్జున్ పర్యవేక్షణలో చరిత్ర విభాగం విద్యార్థులు చేసిన జగిత్యాల జిల్లా ఖిల్లాలు అంశాల స్టూడెంట్ స్టడీ మూడు ప్రాజెక్టుల నుండి16 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికయ్యారు. వీరు రేపు ఎల్లుండి హైదరా బాద్ నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీల్లో వివిధ కళాశాల విద్యార్థులతో పోటీ పడనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన అధ్యాపకులు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎన్ సంగీత రాణి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ కె. రామచంద్రం, జిజ్ఞాస కో-ఆర్డినేటర్ వాసాల వరప్రసాద్, టి.యస్. కె.సి. సమన్వయకులు జి.నీరజ, అధ్యాపకులు ఎంఏ రహీమ్, జమున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ పేట భాస్కర్ జన్మదిన వేడుకల

**సూర్య- కోరుట్ల**



తెలంగాణ ఉద్యమ నేత ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జన్మదిన వేడుకలను పలు సంఘాల నాయకులు ఘనంగా నిర్వహిం చారు.
కోరుట్లలో సోమవారం పేట భాస్కర్ నివాసంలో తన జన్మదినోత్సవాన్ని పురష్కరించుకోని శాలువా లతో ఘనంగా సన్మానించి బర్త్డే కేక్ కట్ చేయించిన నాయకులు భవిష్యత్తులో పేట భాస్కర్ మరిన్ని ఉన్నత పదవులు అదరోహించాలని ఇప్పటికే జాతీయ స్థాయిలో దళిత బహుజన హక్కుల సాధన నాయకుడిగా ఎదిగిన భాస్కర్ కు గుర్తింపుగా జాతీయ సేవ రత్న, రాష్ట్ర ప్రభుత్వంచే దళిత రత్న, అసియా ఇంటర్నేషనల్ రిసోర్స్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డులు పొందిన ఘనతతో పాటు ప్రజానేస్తం ఎన్జీవో సంస్థ, ప్రజాసంఘాల ద్వారా సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని అశిస్తున్నట్లు జేఏసీ జగిత్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మాదిగ సాంస్కృతిక కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మారంపెల్లి శ్రీదర్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, మేడిపల్లి అధ్యక్షులు చిట్యాల రాజేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయాలు సమయపాలన పాటించాలి డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజం

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల పరిధిలోని అంగన్వాడి ఆయాల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజం హాజ రయ్యారు. డి డబ్ల్యు ఓ మాట్లాడుతూ సెక్టర్ పరిధిలో గల ఆయాలు సమయపాలన పాటించాలని, అంగన్వాడిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలి,గర్భిణీ, బాలింతలకు రుచికరంగా వంట వండి అంగన్వాడీలో భోజనం పెట్టాలని, పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి అవగాహన నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్,ఆయా ప్రమోషన్ లో రిక్రూట్మెంట్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని తెలిపారు. ఈ సమావేశంలో సిపిడిఓ ఉమారాణి,సెక్టార్ సూపర్వైజర్లు సుస్మిత,నిర్మలాదేవి,అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

హన్మకొండ జిల్లా మడికొండ గ్రామంలోని డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ లో ఏర్పాటు చేద్దామన్న ప్రతిపాదనను విరమించుకోవాలని హుజురాబాద్ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ మడికొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించే సరికి అక్కడి డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వ అధికారులు చాకచక్యంగా హుజురాబాద్ లో ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దీని వల్ల హుజురాబాద్ చుట్టూ ఉన్న పది గ్రామాల ప్రజలకు తీవ్రమైన విఘాతం కలుగుతుందని, వ్యవసాయక ప్రాంతమైన హుజురాబాద్ మండలంలో భూసారం, భూగర్భ జలాలు, వాతావరణం కాలుష్యం చెంది వ్యవసాయ పంటలు పండే అవకాశం కోల్పోతుందని అన్నారు. ప్రజలకు తీవ్రమైన అనారోగ్యం, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, అలర్జీ వంటి సమస్యలు ఏర్పడతాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విరమించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మార్త రవీందర్, తునికి సమ్మయ్య, సందెల వెంకన్న, ఇమ్మడి దయాకర్, రామ్ రాజేశ్వర్ లు అన్నారు.

## 11వ తేదీన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ 8వ కాలనీ లోని శ్రీ సత్యసాయి సేవా మందిరం లో ఈ నెల 11వ తేదీన హైదరాబాద్ కి చెందిన ఏం ఎన్ జె క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం(మహిళలకు మాత్రమే) నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు నూక రమేష్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**కథలాపూర్ - సూర్య**



విద్యుత్తు ఘాతంతో గుడిసె కాలిపోయిన గోళ్ళెం హన్మక్కకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష - పులి ప్రసాద్ ఆర్థిక సహాయం అందజేశారు.
మండలంలోని పోతారం గ్రామంలో సోమవారం హన్మక్క కు చెందిన పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయి దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది. వెంటనే స్పందించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాదితురాలుకు ఆర్థిక సహాయంగా రూ: 5వేలు అందించారు. దీంతో గ్రామస్తులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దంపతులను గ్రామస్తులు అభినందించారు.

## మిల్లు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తాము

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో హెచ్ డి ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మిల్లు కార్మికులతో సమావేశం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు హేమంత్ గోసావి మాట్లాడుతూ బొంబాయి మిల్లుల్లో పనిచేసిన కార్మికులకు ఇండ్లు ఇప్పించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మిల్లు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశములో ఉపాధ్యక్షులు లక్ష్మీకాంతం పాటిల్,సభ్యులు గణపతి బోస్లే,ఉత్తమ్ సిందే,రవిందర్ సిందే,దత్తురామ్ సరాతే, తెలంగాణ సభ్యులు గాజెంగి రమేష్,మిట్టపల్లి రాంచంద్రం,గాజంగి పోశెట్టి,గాజంగి రవి,సిరిపురం భూమయ్య,శ్రీధర్,మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.
ప్రాజెక్టులను ప్రదర్శించిన సుందరగిరి విద్యార్థులు.

## విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు

**సూర్య చిగురుమామిడి.**



హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో సోమవారం జరిగిన సైన్స్ ఫెయిర్(వైజ్ఞానిక ప్రదర్శన)లో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన విద్యార్థులు పలు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. సెయింట్ జోసెఫ్ లో చదువుతున్న సుందరగిరి విద్యార్థులు పత్తెం భవ్యకృతి, పత్తెం హన్షిత్ పటేల్,గందె సాయి చరణ్,జీల శ్రీనిత్య,జీల అశ్విత్,గందె చైత్ర,జీల సుశాంత్, కక్కెర్ల మనోవిశ్వంత్ గౌడ్,బట్టు చైత్రిక తదితరులు స్వతహాగా తయారుచేసిన పలు ప్రాజెక్టులను వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించి వివరించగా పాఠశాల ఉపాధ్యాయులు,సుందరగిరి గ్రామస్తులు,పలువురు అభినందించారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని,విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత అభిలా షను పెంచడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తక్కల్లపల్లి దేవాలయం నూతన కమిటీ నియామకం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటిని నియమించినట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు జిల్లా సత్యనారాయణ తెలిపారు. సోమవారం దేవాలయ ఆవరణలో దేవాలయ కమిటి సభ్యులు సమావేశమై కమిటీ అధ్యక్షుడుగా పాయికారి మురళి,ఉపాధ్యక్షుడుగా మేడిపల్లి రాజరెడ్డి (కాలిబార్), కోశాధికారి గా ప%శీ%జాల వెంకట రాములు, ప్రధాన కార్యదర్శి గా కొప్పెర మహీపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులుగా తోట గంగారెడ్డి, బర్రె మధు, చిలుక మారి శంకర్,పడాల మధు, పాయికారి సురేష్, కుర్మ రవీందర్ రెడ్డి, మిట్టపల్లి మోహన్ రెడ్డి, జుంబర్తి రమేశ్, రాజ గంగారాంలను నియమించినట్లు తెలిపారు .

## ఏక పక్ష వైఖరి పై మండి పడ్డ శ్రీనివాస్

**సూర్య ఎండపల్లి**

ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. బీసీలంటే అంత చిన్న చ్చూపా. అంటూ మాజీ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బిజెపి బహిష్కృత నేత మండలంలోని ముంజం పల్లి గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాస్ మండల బిజెపి అధ్యక్షులు ఏక పక్ష వైఖరిపై మండి పడ్డారు,బీసీ బిడ్డను కాబట్టే పార్టీ నుంచి తనను సస్పెండ్ చేశారంటున్నారు, మందపల్లి శ్రీనివాస్, పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ప్రెస్ మీట్ లో స్పందించిన ఆయన. మండల బిజెపి అధ్యక్షులు ఏక పక్ష వైఖరి పై నిప్పులు చెరిగారు.

## బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ జేఎన్టీయూ కు అనుబంధంగా ఉన్న బి-జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ను సోమవారం మంథని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. మార్చి-06 వ తేదీ నుంచి లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ కు గతంలో కళాశాలలో చదువుతూ క్రికెట్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు, కళాశాల యాజమాన్యం ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇట్టి టోర్నమెంట్ లో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు బయటి కళాశాలల టీంలకు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, నిర్వాహకులు కార్తికేయ, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం స్థల పరిశీలన



**సూర్య జమ్మికుంట**

దశాబ్దాల కాలంగా పరిష్కారానికి నోచుకోని జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, అసంపూర్తిగా నిలిచిపోయిన ఉప్పల్ ఆర్ వో బి, భావుపేట నూతన ఆర్ వో బి నిర్మాణానికి మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ చొరవతో పరిష్కారం దిశగా అడుగులు పడుతు న్నాయి. ఇటీవల రైల్వే అధికారులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలపై రైల్వే అధి కారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని చేసిన సూచనలపై సోమవారం రామగుండం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మనోజ్ కుమార్ గుప్తా బృందం జమ్మికుంట రైల్వే స్టేషను సందర్శించి ంది. కొత్తపల్లి-జమ్మికుంట పట్టణాన్ని అను సంధానించే ఫుట్ ఓవర్ సౌకర్యం లేక గ్రామ స్తులు అదనంగా మూడు కిలోమీటర్ల దూరం ప్ర యాణించాల్సి వస్తోంది. ఫలితంగా గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్న తీరును అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో ఈ మేరకు స్థల పరిశీలనకు వచ్చిన ఇంజనీరింగ్ అధికా రులు స్థానిక బిజెపి నాయకులు, కొత్తపల్లి గ్రామ స్తులతో సమస్యపై చర్చించి అనువైన స్థల పరిశీ లన చేశారు. ఫుట్ ఓవర్ తో పాటు కొత్తపల్లి వైపు టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయా లని, అదేవిధంగా ఎస్కలేటర్ సౌకర్యం కల్పించా లని కోరగా అధికారులు తదనుగుణంగా మ్యాపు సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయా రుచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడిం చారు. జమ్మికుంట రైల్వే స్టేషన్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలతోపాటు ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, అదేవిధంగా బావుపేట ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతిపాదనలు రూపొందించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకై తయారు చేసిన ప్రతిపాదన లు అందజేయనున్నట్టు వివరించారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ను కలిసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ ,మోతే స్వామి, ఇటికాల స్వరూప, పల్లపు రవి, నిరుపారాణి, స్వరూప ఇనుగాల రత్నాకర్, రాకేష్ ఠాకూర్, గుర్రం పరుశురాంలతోపాటు కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం పాషా కొత్తపల్లి గ్రామస్తులు ఉన్నారు.

# ప్రాథమి కోన్నంత పాఠశాలల ను మెరుగుపరచాలి

## -విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ



**సూర్య చిగురు మామిడి.**

చిగురు మామిడి తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమికొన్నంత విద్య అడుగంటి పోతున్న సమాజంలో ఎంతో వేగంగా టెక్నాలజీ ఆధునిక విద్య దూసుకుపోతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా దూరమవుతున్నది దానికి కారణం విద్యా రంగం. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణమని చెప్పాలి ఎందుకంటే పాలకుల స్వలాభాల కోసం ప్రభుత్వ బడులను నిర్వర్యం చేసి ప్రైవేటు రంగాన్ని పోషించారు దానివల్ల పేద మధ్యతరగతి వర్గాలకు విద్యా దూరమైనదని ప్రతి గ్రామ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి, ఉపాధ్యాయుల సంఖ్య పెరిగినది ఒక్కొక్క బడిలో 6 మంది విద్యార్థులు ఉంటే 6 మంది టీచర్స్ ఉన్నారు ముఖ్యంగా గమనించాలి ఎల్కేజీ నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రైవేటు బడులకే ప్రాధాన్యత ఇస్తున్నారు, పోటీ ప్రపంచంలో మధ్యతరగతి ప్రజలు ఎంత నష్టపోతున్నారు అర్థం చేసుకోవాలి 1965 సంవత్సరం నుండి 2013 మధ్యకాలంలో సర్కార్బడులు విద్యా ప్రమాణాలు ఎలా ఉండే ప్రతి బడి ఒక్క దేవాలయంలో ఉండేది, ఎంత క్రమశిక్షణగా ఉండేదో చెప్పన క్కరలేదు, ఒక మత్తు లాంటి ప్రైవేటు రంగాన్ని ప్రజలకు అంటగట్టి దశాబ్దాల కాలం నుండి ప్రభుత్వ విద్యా సంస్థలను పూర్తిగా నిర్వాహర్యము చేసినారు. ప్రస్తుత ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాథమిక ప్రాథమిక ప్రాథమికొ న్నంత పాఠశాలలను జులై నూతన విద్యా సంవత్సరం నాటికి ప్రతి బడిలో 75 శాతం పిల్లలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి, ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థి ప్రభుత్వ బడిలోనే చదవాలి అలా చదవన వారికి ఉద్యోగ అవకాశాలు ఉండవని ఒక ఆర్డినెన్స్ జారీ చేయాలి ప్రతి గ్రామంలో విద్య అవగాహన సదస్సులు ఇ ప్పటినుండి నిర్వహించాలి గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆర్థిక అసమానతల గురించి విద్య ప్రమాణాల గురించి అవగాహన పెంచాలి తప్పకుండా మార్పు వస్తుంది లేకుంటే సర్కార్ బడులు శీతలమవుతాయని.

కొత్తపల్లి సత్యనారాయణ 9676614084

తెలంగాణ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.

# మానేరు నుండి ఇసుక అక్రమ రవాణా అరికట్టండి

## - జిల్లా కలెక్టర్ కు మార్కెట్ చైర్మన్ విజ్ఞప్తి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండలంలోని మానేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా కొనసాగుతున్నదని దీనివల్ల అనేక దుష్పరిమాణాలు చోటు చేసుకుంటున్నాయని తక్షణమే అక్రమ రవాణాను అరికట్టాలని జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదాన ందం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు అను మతి లేకుండా మానేరు వాగునుండి విచ్చలవిడిగా ఇసుకను తోడడం వల్ల భూగర్భ జలాలు అలుగంటిపోయి పరిసర ప్రాంతా ల రైతుల బావుల్లో సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు అంతేకాకుండా ఇసుక స్మగ్లర్లు ఇసుక రవాణా చేస్తున్న సమయం లో వేగంగా వాహనాలు నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసు కొని పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తూ మరికొందరు క్షతగాత్రుల వుతున్నారని ఈ రోడ్డు ప్రమాదల వల్ల వారి కుటుంబాలు చిన్నాభిన్నమ వుతున్నాయని తెలిపారు అక్రమ రవాణా పై గతంలోనే అనేక మంది రైతు లు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం ఉండడం లేదన్నారు తక్ష ణమే జిల్లా ఉన్నతాధికారులు ఈ సమ స్యపై దృష్టి సారించి మానేరు నుండి ఇసుక అక్రమ రవాణాను అడ్డు కునేలా చర్యలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# పేద ఆడ బిడ్డ పెళ్లికి 50 కిలోల బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పంజాల సంయుక్త వివాహం ఈనెల 6వ తేది గురువా రం ఉన్నందున ఈ విషయాన్ని కొండపాక గ్రామస్తులు అతిథి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి తెలుప గా తన యువ సైన్యం ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సంయుక్త తండ్రి పంజాల శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం చనిపోవ డంతో నిరుపేదరికంలో కుటుంబం జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ సునీల్, సమ్మయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, ప్రశాంత్, రమేష్, కొమురయ్య, విద్యాసాగర్, రమేష్, మొగులయ్య, కొమురయ్య, రాజయ్య, రాజు, సురేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య, వీణవంక**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వీణవంక ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సృజనాత్మకంగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బేతిగల్ లో ప్రారంభమైన భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ ప్రతిష్టాన పండగ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో సోమవారం భూలక్ష్మి - మహాలక్ష్మి, (నబిశిలా) బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహాలు ప్రతిష్టాపన కొరకై శోభాయాత్ర ప్రారంభం కాగ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు. ఆడబిడ్డలు మంగళపర తిలతో, రాగి బిందాలతో విగ్రహాలకు నీళ్లు ఆరగించారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి అర్చకులు నరసింహచర్యుల ఆధ్వర్యంలో విష్ణుసహస్రనమ పారాయణం, గణపతి పూజ పుణ్యా హవచనం, రక్షబంధం పంచగవ్య ప్రాసన, మృత్సంగ్రహ నాము అంకురార్పణ, అంకురార్పణ హోవనం, విగ్రహాలకు మృత్తిక స్నపనం పూజ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# పోషకాహార ప్రాధాన్యత తెలుసుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**




పోషకాహార ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమ కుమార్ అన్నారు. సోమ వారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రుచికరమైన వివిధ రకాల వంటలను వండి వడ్డించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మానవుల మనుగ డకు ఆహారం ముఖ్యమని అన్నారు. ఆహారాన్ని వృధా చేయవద్దని, మంచి ఆహారంతోనే ఆరోగ్యకర మైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. అంద రికి మంచి పోషాహా రం అందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన జాబితా లో చేరుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగు నీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

## - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్:**



రానున్న వేసవికాలంలో గ్రామాల్లో, మండలాల్లో, హుజురాబాద్, జమ్మికు ంట మున్సిపల్ లలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు సిద్ధం చేసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమ వారం ఆయన మాటాడుతూ గ్రామాల్లో బోర్లు చెడిపోయిన, మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మ తులు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని అన్నారు. గతంలో కన్నా ఎండల తీవ్రత ఎక్కువగా వార్తల నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేయాలి

## తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం

**సూర్య, హుజురాబాద్:**



ఆదివాసి తెగలను గుర్తించి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లో ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అత్యధికంగా జనాభా కలిగి ఉన్న లంబాడీలను కోయ, గోండులను పరిగణలో తీసుకొని ఎస్టీ వర్గీకరణ జరిగితే ఆదివాసి ఎరుకలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందని ఆదివాసి ఎరుకలకు తీవ్రమైన నష్టము జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు 10 సంవత్సరాలు కొనసాగాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నదన్నారు. రాజ్యాంగ ఫలాలు అధికంగా అనుభవిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న లంబాడీలను, కోయ, గోండు తెగలను ఎస్టీ తెగలతో కలిపి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేస్తే ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేని ఎరుకల, తోటి, చెంచు, నక్కల, కమ్మర తెగలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం సుప్రీంకోర్టు సూచించిన సామాజిక, ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందని ఆదివాసి తెగలను గుర్తించి, అన్ని విధాలుగా ఆలోచించి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లక్షలు వెచ్చించి నిర్మించారు.. లక్షణంగా వదిలేశారు...!?

**- నాలుగు షట్టర్లు నిర్మించారు..వినియోగం మరిచారు.. - ఆఫీసర్ల నిర్లక్ష్యంతో ఏడాదిగా ఖాళీగానే..**

**- వినియోగంలోకి ఎప్పుడో...!?**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో లక్షలు వెచ్చింఛీ..దుకాణాల సముదాయంకొరకు 4 షట్టర్లు మరుగు దొడ్లను నిర్మించి. ప్రారంభించి. లక్షణంగా వదిలేశారు.రూ. 19లక్షల 55వెలతో నాలుగు షట్టర్లను నిర్మించి గతేడాది జనవరి 30న ఆగమేఘాల మీద మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఏడాది దాటిన షట్టర్లను అధికారులు ఇంతవరకు వినియోగంలోకి తీసుకురాకపోవడం వలన పలు విమర్శలకు తావిస్తోంది.షట్టర్లను అద్దెకివ్వడానికి 8 నెలల క్రితం టెండర్ల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. మూడు నెలల అడ్వాన్స్ కూడా తీసుకుని వారికి ఇంతవరకు అప్పగించలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి షటర్లను




వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణికి 108 దరఖాస్తుల రాక

**-అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు**

**-కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 45, మున్సిపల్ సిరిసిల్ల 14, జిల్లా సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన శాఖ, ఎస్ డి సికి ఆరు చొప్పున,విద్యాశాఖకు 5 , ఎస్పీ ఆఫీస్ కు 4, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, ఎంపీడీవో తంగళ్ళపల్లికి మూడు చొప్పున,డి ఆర్ డి ఓ, రిజిస్టర్, సెస్ కు 2 చొప్పున, సర్వేశాఖ, ఆర్ అండ్ బి, జిల్లా పౌరసరఫరాల శాఖ, సిపిఓ డిపిఓ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ , ఎస్సీ కార్పొరేషన్ కు ఒకటి చొప్పున వచ్చాయి.



కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**-కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత**

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఇద్దరు దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లికి చెందిన దాసరి పవన్ అనే బాలుడు పుట్టుక తోనే నడవలేని స్థితిలో ఉన్నాడు. తనకు వీల్ చైర్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు విన్నవించాడు.తనకు మ్యానువల్ ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వేములవాడ లోని సాయి నగర్ కు చెందిన లేదేళ్ల రమేష్ విన్నవించాడు.కలెక్టర్ ఆదేశాల మేరకు దాసరి పవన్ కు వీల్ చైర్, లేదేళ్ల రమేష్ కు మ్యానువల్ ట్రై సైకిల్, సంక కర్ర జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అందజేశారు. తమకు వీల్ చైర్, ట్రై సైకిల్ అందించి, ఆదుకున్న కలెక్టర్ కు వారు ఇద్దరు కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే

# జరిమాన వేయడాన్ని మరిచిన అధికారులు

**- దీంతో రోడ్లపై వెలుస్తున్న చెత్త కుప్పలు!**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగరంలో సాధారణంగా కొంతమంది చెత్తను చెత్తకుండీలో కాకుండా ఇష్టమొచ్చినట్లు రోడ్లపై పడేస్తున్నప్పటికీ మున్సి పల్ కార్పొరేషన్ అధికారులు వారికి జరిమా నాలు విధించడం మరిచిపోయినట్లు కనిపిస్తోంది. మరికొంత మంది రాత్రి వేళల్లో సంచులతో చెత్తను తీసుకువెల్లి బహిరంగంగా కనిపించిన ఖాళీ ప్రదేశాల్లో విసిరేసి వెళ్లిపోతారు. వీరందరి ధీమా ఏంటంటే మనల్ని ఎవరేమన రుగా, అయినా నేను చెత్త పడేసింది ఎవరు చూడలే దుగా అని. సాధారణంగా ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తీసుకునే అధికా రాలు అధికార యంత్రంగానికి ఉన్నప్పటికీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కొంతమంది ఇష్టమొచ్చిన చోట చెత్త పడేస్తున్నారు. అసలు విషయానికి వస్తే పట్టణంలోని మర్కేండేయ కాలనీ లోని ఒక విద్యా సంస్థ వద్ద నిత్యం చెత్త కుప్పలు కనిపించడంతో అటుగా వెళ్లే విద్యార్థులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు యదేచ్ఛగా



చెత్త ను రోడ్డుపై పడేస్తుండడంతో ఆ విద్యాసంస్థ నిర్వాహకులు, పోషకులు పలుమార్లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగానే ఇక్కడ కొంతమంది స్థానికులు ఆ విద్యా సంస్థ ఎదుట చెత్త వేస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. నగరంలో ప్రతి రోజు ఇంటింటికి చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలు వెళ్తున్నప్పటికీ ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. ఇంట్లో చెత్త తీసుకెళ్తే రూ.100 ఇవ్వాలి. వాళ్లు కూడా వారంలో రెండు మూడు రోజులు డుమ్మా కొడతారు. అప్పుడప్పుడు ఫోన్ లు చేస్తే గాని చెత్త తీసుకపోరు. ఈలోపు రాత్రి పూట వెళ్లి రోడ్డు పక్కన చెత్త వేస్తే సరిపోతుందిలే అనుకొని పడేస్తున్న వారి సంఖ్య నగరంలో ఎక్కువగా ఉంది. ఇదే స్వచ్ఛతకు విఘాతం కలిగిస్తోందనే చెప్పుకోవచ్చు. బహిరంగ ప్రదే శాల్లో చెత్త వేస్తే జరిమానా వేస్తామని అప్పట్లో అధికారులు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా జరిమానా విధించిన సందర్భాలు లేవు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసేవారికి జరిమా నాలు విధించాలని, దీంతో రోడ్లపై చెత్త కనిపించకుండా పోతుందని పలువురు భావిస్తున్నారు.

## ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ**

**- భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు**

**- మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నా మని విద్యాశాఖ కార్యదర్శి యోగితా





రాణ అన్నారు.సోమవారం హైదరా బాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తు ందని అన్నారు.రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం.. ఆ తదుపరి మృతి...

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన జూనియర్ మిమిక్రీ, హాస్య నటుడు యతిరాజ్ చంద్రశేఖర్ (38) పై పట్టణానికి చెందిన ఓ బ్రాండ్ షాప్ నిర్వాహకుడు చేయి చేసుకోవడంతోమనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే సోమవారం మధ్యాహ్న సమయంలో స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని ఓ బ్రాండి షాప్ వద్దకు మృతుడు వెళ్లాడు. అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ ఆ బ్రాండీ షాప్ నిర్వాకుడు చంద్రశేఖర్ ను కాలర్ పట్టి బయటకు గెంటివేసినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అవమానానికి గురైన మృతుడు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో జవహర్ నగర్ వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో ట్యాంక్ పైనుంచి అదుపుతప్పి క్రింద పడడంతో అతనికి బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే పోలీసులు అతన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ంచి వైద్యం అందించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే.

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బాధితులకు సత్వర న్యాయం అందించడానికి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో



నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన బాధితుల నుండి 16 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నా మన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# సింగరేణి - ఆర్ వి యు ఎన్ ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

**-1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు**

**-రాజస్థాన్ విద్యుత్ సంస్థ తో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం**

**-రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు**

**-చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**-పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు : రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ**

**-వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26 శాతం రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ కు వాటా**

**- ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్ట్ తో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమ క్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచర ణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్ కు నిలయంగా... రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదిం చుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు. తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్ శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణి తో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణి తో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

**ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి:-**

ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2%ఇ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడి లో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.

**ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం :-**

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకు పోతుంది. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య రెంజల్**



మండలంలోని పేపర్ మిల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ ను చేపట్టినట్లు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ తెలిపారు. సోమవారం గ్రామపం చాయతీ పరిధిలో గల 107 మందికి లబ్ధిదారులకు మంజూరు కాగా మండలంలో ఒక గ్రామాన్ని ప్రాజెక్టు కింద ఎంచుకున్న గ్రామాలలో ముందస్తుగా నిరుపేదలైనటువంటి వారికి ఇందిరమ్మ గృహాలు నిర్మాణం చేపట్టినందుకై భూమి పూజను చేసినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారు లైనటువంటి షబానా బేగం ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఇంటి నిర్మాణం కొరకు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, సాయిలు, గ్రామస్తులు ఉన్నారు.

## జేఎన్టీయూ విద్యార్థులకు రోజ్ ఫౌండేషన్ చెక్కులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ:**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు సిఎస్ఎంలో చదువుతున్న ముగ్గురు మెరిట్ విద్యార్థులకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ రోజ్ ఫౌండేషన్ చెక్కులను అందించారు. స్వచ్ఛంద సేవా సంస్థ, పిల్లల, వృద్ధుల అనాధాశ్రమం నిర్వహణతో పాటు కరోనా కాలంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన రోజ్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్ షిప్ లను అందిస్తుంది. ఇందులో భాగంగా మంథని జెఎన్టియులో సిఎస్ఎం చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థులైన సంజన, వి.సాత్విక, ఎ. శివకుమార్ లకు 10 వేల రూపాయల చెక్కులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు. ఇట్టి స్కాలర్ షిప్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఇ ఫ్యాకల్టీ కె.శ్రీనివాస్ రావు, పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న ఆలయంలో వైభవంగా ఏక దశ రుద్రాభిషేకం.

**సూర్య సారంగాపూర్**



సారంగా మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకం ఆలయ పండి తులు వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా రథోత్సవం తర్వాత సోమవారం రోజున నిర్వహించే రుద్రాభిషేక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో మధ్యాహ్నం అన్నపూజ కార్యక్రమాన్ని ఆలయ పండితులు చంద్రశేఖర్ శర్మ మధులు నిర్వహించారు.

**దుబ్బరాజన్న ఆలయ హుండీ లెక్కింపు...**

గత వారం రోజులు జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జాతర ఆదాయం ఇరవై రెండు లక్షల యాభై అరువెయిల ఆరువందల పందొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వద్లూరి అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహా కమిషనర్ నాయిని సుప్రియ, దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమౌళి, దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య,నాయకులు బొడ్డుపల్లి రాజన్న, కోల శ్రీనివాస్, తోడేటి గోపాల కిషన్, చిందం శ్రీనివాస్, మాజీ ధర్మకర్తలు కొండ్ర రామచంద్ర రెడ్డి, పంగ కిష్టయ్య, శంకర్, వాసం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీతాలు అడుగుతే ఈవో బెదిరిస్తున్నాడు..!

**-పారిశుద్ధ కార్మికుల ఆందోళన.. - పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలు చెల్లించాలని ఈవో ను అడుగుతే బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మూడు నెలల నుండి జీతాలు రాక ఇల్లు గడవడమే కష్టంగా మారిందన్నారు.. గత నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల రోజు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గంభీరావు ఎటకు రావడంతో పారిశుద్ధ కార్మికులు పెండింగ్ జీతాలు చెల్లించాలని కలెక్టర్ కు విన్నవించామని అది చూసిన మేజర్ గ్రామపంచాయతీ ఈవోను జీతాల కోసం అడిగినప్పుడల్లా ఇష్టానుసారంగా బూతులు తిడుతూ దూసిస్తున్నాడని చేస్తే చేయండి లేకపోతే పని మానేయండని బెదిరింపులకు గురి చేస్తున్నాడని పారిశు ద్ధ కార్మికులు అన్నారు.పారిశుద్ధ కార్మికులకు ఏడాది గడుస్తున్న బట్టలు చెప్పులు కూడా ఇవ్వడం లేదని రెండు మూడు రోజుల్లో పెండింగ్ జీతాలు ఇవ్వకపోతే సమ్మెబాట తప్పదని తెలిపారు.

## పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సూర్య,రాయికల్**



ప్రతి ఒక్క కార్యకర్త బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలనీ పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మండల %డ%పట్టణ కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి లు అన్నారు.రాయికల్ మండలం మూటపెల్లి గ్రామ పార్టీ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మూటపెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ నియామకం చేశారు.గ్రామ శాఖ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్,పూదరి వేణు, ప్రధాన కార్యదర్శిగా సంద అంజయ్య,యువజన విభాగం అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు, ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేష్,సురకంటి రాజేశ్వర్ రేడ్డి,ప్రధాన కార్యదర్శిగా తొగరి లక్ష్మీ నర్సయ్య లను నియమించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పని చేయాలని,కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందని అన్నారు.రానున్న భవిష్యత్ లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు,కంటే గంగారం,నాయకులు ప్రశాంత్ రావు,పవన్,ఆరె బుచ్చన్న,నాగరాజు,సురేష్ ,గుండ నాగరాజు,క్రిష్ణ,షకిల్,రాజేష్,అజయ్,వంశీ,రఘు , మోక్సద్,వినిత్ తదితరులు పాల్గొన్నారు.